# ★ "నాలో నేను"

నన్ను గురించి లోకం యెంతో మథన పడుతున్నది. ఎందుకో నాకు అర్థం కావటంలేదు. ఎవరైతే నన్ను గూర్చి మథన పడుతున్నారో వాళ్లదగ్గర కెళ్లి "ఎందుకు?" అని అడిగితే వాళ్ళు కూడా చెప్పలేరు. ఎంచేతంటే, నాలో ఏ లోపమూ లేదు. ఊరికనే ఉబుసుపోకకోసం అలా యిదవుతున్నారు. అంతే!

నేను పిచ్చివాడనట. 'నేను యెలా పిచ్చివాడనయ్యాన్రా' అని అడిగితే పళ్ళికిలించి వెకిలిగా నవ్వుతారు. నన్ను గూర్చి ఏదో గొణుక్కుంటునే వుంటారు. ఆ గొణుక్కునేది ఏమిటో అని, ఓసారి, చాటుగావుండి విన్నాను. ఆ విషయం నాకంతగా నచ్చలేదు.

నేను నల్లగా, మసిబొగ్గు మాదిరిగా వుంటానట. తల తైల సంస్కారమూ, శరీరము స్నానమునూ, పాదాలు పాద రక్షలూ—ఎరగవట. అందులో యేం సబబు వుందో నాకర్థం కావడంలేదు. నేను నల్లగా వుంటే వాళ్లకేం-తెల్లగా వుంటే వాళ్లకేం? - వాళ్లందరూ మాస్తుండగా స్నానం చెయ్యాలని యేశాస్త్రంలో వున్నది? నాకు యెప్పుడు తీరిక గలిగితే అప్పుడు, యేఅర్ధరాత్రిసమయమో, యే తెల్లవారు ఝామో—యెప్పుడో ఒకప్పుడు స్నానం చేస్తాను. చెయ్యకపోతే మాత్రం వీళ్లకేం?- వీళ్లఆరోగ్యం బాగుంటుందిగా- ఆ మధ్యని జలుబు చేసిందని వారందినాలు స్నానం చెయ్యటం మానేసరికల్లా యీ గుసగుసలు బయలు దేరినయ్. ఖరీదుగల జోడు తొడగడం నాకిష్టం లేదు. అయినా అది మాత్రం శాశ్వతమా? యింతకీ జోడు లేనంత మాత్రాన నాపాదాలు కందిపోవు. 'కావాలని' అడగనూ అడగవు. యెందుకు ఖర్చు చెయ్యాలి? అలాగని బట్టలు తొడుక్కోడం మానేసేనా? ఎప్పుడూ తెల్ల బట్టలే తొడుక్కుంటాను - చాకలాడికి వేస్తే, వాడు సమంగా ఉతక్కపోవచ్చును. ఒక్కొక్కప్పుడు కైంకర్యం చెయ్యనూ వచ్చు. ఎందుకేనా మనజాగ్రత్తలో మనం వుండాలి గాని, చెయ్యి కాలిం తర్వాత ఆకులు పట్టుకున్నందువల్ల 'యేం లాభం? అంచేత, సన్‌లైటు సబ్బునో, అయిదు వందల ఒకటో నెంబరు సబ్బునో ఉపయోగించి నేనే ఉతుక్కుని, ఓ గిన్నెలో యిన్ని నిప్పులు పోసి స్వయంగా యిస్త్రీ చేసుకుంటాను. యీపనులు వాళ్లకి కిట్టవు. అసలు గాంధీ మహాత్ముడు చెప్పింది యిదే కదూ! ఎవరి పనులు వాళ్లు చేసుకుంటే తప్పేముంది? యీ సిద్ధాంతాన్నే ఓసారి వాళ్లతో చెబితే, "చాల్లేవోయ్ - చెప్పొచ్చావ్ - గాంధీకున్న పిచ్చిలో నీకూ సగం వుంది కాబోలు!" అంటూ ఎకసక్కెలాడారు. అయితే మట్టుకు వాళ్ళ మాటల్ని ఖాతరు చేస్తే కదూ.

నాజీవితం గూర్చి ఒక్కొక్కప్పుడు నాకే అదోలా వుంటుంది. గతాన్ని తల్చుకుంటూంటే గుండెలు వ్రీలిపోతయ్.

నాకు సరీగా జ్ఞానం రాకముందే పెళ్లి చేసేరు మావాళ్లు. అప్పుడు నాకు పదోయేడు. మా ఆవిడకి నాలుగోయేడు. పెళ్లి చెయ్యమని నేను పట్టుబడితే చేసే సేరుట— అదెంత న్యాయం!—పోనీ ఆచేసిన వాళ్లు వూరుకో గూడదూ - అబ్బే! మానాన్న చచ్చిపోయే దాకా - యీ విషయమే అందరితోటీ చెప్పడం మొదలు పెట్టేడు. యిప్పుడు నాకు నలభయ్యో పడిధాటి యేభయ్యోపడి ప్రవేశించింది. యిప్పటి దాకామా ఆవిడ "మొద్దుతనం" వదల్లేదు. ఉత్తి రోగిష్టు మనిషి. ఏపనీ చెయ్యలేదు కదా!- జ్యేష్టాదేవితో సమానం: కాపరానికొచ్చినతర్వాత రెండుసంవత్సరాల దాకా కూచున్న దగ్గరనుండి లేవడం మానేసింది, యేమంటే మానం యెదురయ్యేది. మా యింట్లో మానాన్నకి వేలువిడిచిన అప్పచెల్లెలు వున్నది గాబట్టి సరిపోయిందిగాని లేకపోతే వంట సమేతం నేనే చేసుకోవలసి వుండేది. దాని ధర్మమా అంటూ యెలాగో మరో ఆరేళ్లకల్లా యిద్దరు ఆడపిల్లల్ని కనేసింది, అదే నాప్రయోజకత్వమంటూ. ముఖాన ఆనందం, అందం—కోమలత్వం-యివేవీ కానరావు కద; - దాని మొహాన్ని 'నవ్వు' చూదామని, కొన్ని నెలలు-యింకా సంవత్సరాలు గూడా—చూచేను. కాని ఫలితం లేకపోయింది. అసలు మాట్లాడ్డం కూడా యెరగను. యింతకీ తను అలా వుండానికి కారణమేమా అని నాలో నేను ఆలోచించాను— ఓమాటు వాళ్ళ వూరివాడు యెదురుపడి "ఎప్పుడూ-చిన్నప్పట్నుండీ అంతే" అనేశాడు.

పోనీ సంసారం గొడవన్నా పట్టించుకోదు. యెల్ల వేళలందూ తన కూతుర్ని ఒళ్లో వేసుకుని పాలిస్తూండడం తప్పితే, మరోటి నాకు కనబడ్డంలేదు. నా సంసారం యింతా అంతా కాదు. ఓపిల్ల జమీందారు కున్నంత ఆస్తి వున్నది యేటా మా స్వగ్రామం నుండి ఆరు గరిసెల ధాన్యమూ, ఉప్పు మినహా సమస్త రస వర్గాలూ, ఆరువేల రూపాయిలు శిస్తులూ వస్తయ్. యీ పట్నంలో నేను కొనవలసింది ఉప్పూ బట్టలు తప్పితే మరోటేదీ కొన నక్కర్లేదు. యీ వూరొచ్చి, తాసిల్దారాఫీసులో టైపిస్టు గాజాయినయి, ఆ జీతపు రాళ్లతో యీ మేడ కట్టాను. అవునా, యింత ఆస్తినీ నేనొక్కడి నెలా సరిచేసుకో గలను? భార్య విషయం చూస్తే అలా వున్నదాయె-పోనీ యింట్లో వున్న ముసలమ్మకి తాళాలిచ్చేద్దామా అంటే-అమ్మో-పచ్చిదొంగ. ఓమారు నేను వారం రోజులు వూరువిడిచి మరోవూరు వెళుతూ తాళపు చెవులిస్తే, ఆరుపుట్ల ధాన్యం కా చేసి అడబ్బు పెరటి గుమ్మం దగ్గర పాతరేసింది. తరవాత తెలిసికోగలిగాను. యింట్లోవున్న మా 'వాజమ్మ'న్నా కనిపెడుతుందేమో-అంటే— అబ్బే! అంత పాటా?—

మా ఆవిడ, కమ్మగా వండి, ఒక్క


## ప్రతినిధులు కావాలి!

ప్రతినెలా నాలుగుతప్పులవరకూ

రూ. 1500 గ్యారంటీ బహుమతులు

పంచుతూ, పోటీదారుల అధరాభిమానములుపొంది దిగ్విజయముగా నడుచుచున్న—

శ్రీ సత్యదేవ్ తెలుగు క్రాస్‌వర్డు పజిల్సుకు

అన్నిచోట్లా ప్రతినిధులు కావాలి!

అన్ని వివరములకు :—

SRI SATYADEV & Co.,
Kachiguda, Hyderabad—(Dn)

పాడన్నా భోజనం పెడుతుందేమో అంటే అంతపాటి అదృష్టమా నాకు ?!-వాళ్ల నాన్నగారు వచ్చినా అంతే-అలా స్తబ్ధులా వుండిపోడమే-అతన్నీ, మానాన్న ఫోటోనీ చూస్తుంటే యిద్దర్నీ అడాపెడా లెంప కాయలు కొట్టి యిక ముందెప్పుడూ యిలాంటి పెళ్లిళ్లు చెయ్యకండి అని ఉపదేశిద్దామన్నంత కోపం వచ్చేది.

యిక యెప్పుడూ కాలబత్తెం యివ్వాల్సి వుండేది. పదిగంటలకి ఆఫీసు-వేగం వంట చెయ్యమని యేడుగంటలకల్లా సామానులు యిస్తేనే గాని లాభం లేక పోయేది. అలాగే సాయంకాలపు వంటకి ఆఫీసుకి పొయ్యేముందు సామానులు యిచ్చేవాడిని.

ఆ ముసలమ్మకీ, మా ఆవిడకీ తమల పాకు లలవాటు. నాకు మహా చెడ్డకోపం-చెక్కలూ, ఆకులూ పూట పూటకీ యిస్తుండే వాణ్ణి. మహా దుబారాగా ఖర్చు చేసేవాళ్లు. ఎంత కష్ట మనిపించినా, దిగమింగుకొనే వాణ్ణి-ఓమాటు కోపం వచ్చి మూడు దినాలు నేనే వండాను. ఆమూడు దినాలూ యిద్దరూ, పిల్లలూ భోజనాలు మానేశారు. 'ఏమని' అడిగితే, అన్నం ఉడక లేదనో, కూర ఉడక లేదనో, పులుసులో కారం చాలదనో—యిలాగే అంటూ వుండేవారు. వాళ్లు భోజనంమాని పస్తుండి, చివరికి చచ్చిపోతే, ఆపాపం కూడా చుట్టు కుంటుందని మళ్లీ వాళ్ళ పెత్తనాన్ని అంగీకరించి వంటలోంచి విరమించుకున్నాను.

ఇంట్లోవాళ్లు యేపనీ చెయ్యకపోయినా, నేను సోమరి పోతుగా కూచునే వాణ్ణి కాదు. ప్రతిదినం జరిగే పనిగూర్చి ఆలోచించుకుంటూ, నన్ను నేను సమాధాన పరచు కుంటూండే వాడిని.


తెల్లారు జామున నాలుగున్నర కల్లా లేవడమునకు రాత్రే అలారం యిచ్చి, నాతలకి అడుగు దూరంలో వుంచుకునే వాణ్ణి అన్ని తలుపులూ, తాళాలుతీసి, బారుగా తెరచి, పెరట్లోకి వెళ్లేసరికి పూల చెట్లన్నీ నావంక, అన్నం పెడతాను లెమ్మని అన్నప్పుడు ఎంత ఆతృతగా విస్తరిముందు కూచుంటామో, అదే రీతిగా ఆతృతగా చూచేవి. చక్కని పూలతోట, రోజా అయిదుతూముల పువ్వులు పూచేవి. యెందుకూ - అందరికీ పంచెయ్యడమో, అమ్మెయ్యడమో చెయ్యాలి. అంతేగాని మా వాజమ్మ తను పెట్టుకోదు పిల్లలకన్నా పెట్టదు. ప్రాణం ఉసూరుమని సంచేది. తొలినాటి సాయంకాలం కుళాయిదగ్గర పట్టి నిలవచేసిన రెండు గంగాళాల నీళ్లూ, పదిహేను మొక్కలకీ, రెండేసి బాల్చీల చొప్పున పోసేసి, పువ్వులేరడానికి ఓ బుట్ట పట్టుకుని తోటలోకి వెళ్లేసరికి ఎంతో ఆనందంగా వుండేది.

మండువాలో-గచ్చు అవసంచేత-ఓ కుండు, అడుగున్నర ఎత్తున కట్టించి అందులో మన్నుపోసి రెండు కాకర గింజలు పాతేను. ఆ గింజలు రెండూ ఎగ్రికల్చరల్ ఆఫీసునుండి తెచ్చేను. రెండణాలు బంట్రోతుకి లంచంకూడా యిచ్చాను. ఆరెండు మొక్కలూ బాగా అల్లుకున్నయ్. యిరుప్రక్కలా వున్న రెండు యిండ్లమీదా బాగా ప్రాకేయి. పెరట్లో మొక్కలకి నీళ్లుపోసి, రెండు బాల్చీలతో నీళ్లు తెచ్చి, యీ కుండుముందు కూచునేవాణ్ణి: పాదులోవున్న అనవసరమైన మొక్కలన్నీ వూడబెరికి నీళ్లు పోసే వాణ్ణి.

నాలో నాకే 'గొప్ప' అనిపించేది. వృక్షశాస్త్రమంతా ఆక్షణంలో, జ్ఞాపకానికి వచ్చేది. యేయే యెరువు వెయ్యాలో అన్నీ వేసేవాణ్ణి.

ఓమాటు, అలా నీళ్లు పోస్తూంటే, మా ఆవిడ నవ్వింది. యిప్పటి వరకూ దాని మొహాన్ని 'నవ్వు' యెరగను. కాని యెలా నవ్వగలిగిందో ఆరోజున; నాకు చాలా ఆశ్చర్యం కలిగింది. పట్టరానంత సంతోషం కలిగింది నాజన్మ తరించి నట్టనిపించింది. అయినా, నాకు చిన్నతన మనిపించింది. నన్ను చూచి, నా పనిచూచి, యెందుకు నవ్వాలి? నన్ను అవమాన పరచడానికి దానికెన్ని గుండెలుండాలి? పోనీ యితరులెవళ్లన్నా నవ్వితే నాకంత కష్టమనిపించేది కాదు. నవ్వి—ఆమట్టున వెంటనే పారిపోయింది. అక్కడే వున్నట్టయితే, పాదుకు ఆధారంగా నిలబెట్టిన వెదురు గర్రల్లోంచి ఓ కర్ర లాగి బజాయించే వాణ్ణి దాని అదృష్టం బాగుంది కనక యింటిలోకి పారిపోయింది.

అయినా ఆ పారిపోవడమే మెరుగనిపించింది తరవాత. ఎందుచేత నంటే, ఎలాగూ కర్ర తియ్యక తప్పదు. ఒక కర్ర తీస్తే అన్ని కర్రలూ వూడివొచ్చును. అప్పుడు యెంతో ప్రయాస పడవలసి వచ్చేది. మొదట్లో ఆ కర్రలు కొనడానికీ, పాతి రైటుచెయ్యడానికీ రెండు దినాలు పట్టింది. ఆదివారం చాలకపోతే సోమ



వారం కూడా సెలవు పెట్టడం, ఆరోజు టైపు చెయ్యవలసిన కాగితాలన్నీ మర్నాటికి 'నిలువా' వుండిపోవడం, జరిగింది. ఆ కాగితాలన్నీ రెండు రోజులు అదనంగా రోజూ రెండు గంటలు పనిచేసి టైపుచేశాను. ఆలస్య మైనదని తాసిల్దారు విరుచుకు పడటం జ్ఞాపకం లేకపోలేదు.

ప్రతిదినమూ బజారు కెళ్లి ఓ అర్ధ రూపాయి దాకా కూరలు కొనడం చికాకనిపించి, మాయింటికి ప్రక్కగావున్న నూరుగజాల ఖాళీజాగా కొన్నాను మూడువందల రూపాయిలిచ్చి. అందులో ఓ నుయ్యి త్రవ్వించేను నూరు రూపాయిలిచ్చి పైపునీరు అనుక్షణమూ,అవసరమున్నప్పుడల్లా దొరకదు మరి! ఆజాగాలో కూర మొక్కలన్నీ వేశాను. ఓకుర్రాణ్ణి నెలకు యిరవై రూపాయిల జీతంమీద యేర్పాటు చేశాను కాపు కాచోడానికి. పోనీ మా యింట్లో వున్న అనామధేయురాలన్నా కూచుంటుందేమో, అంటే అదీ లేకపోయెను!- కుర్రాణ్ణి ఒక్కణ్ణీ ఆపనికి నియమించక, ప్రతిదినం పెరట్లో మొక్కలకి చాకిరీ అంతా చేసి, యీ మొక్కలకి గొప్ప త్రవ్వడమూ, నీళ్లు పొయ్యడమూ చేసేవాణ్ణి.

ఓనాడు యిలాగే కూర పెరట్లో కూచుని తోటకూర మొక్కల్లో వున్న గడ్డి పరకల్ని యేరుతూంటే, మా ఆఫీసు గుమస్తాలు యిద్దరొచ్చి యెగతాళి చేసేరు. యీ పని చెయ్యడం నామోషీ యట! "పిచ్చివాడవు కాకపోతే ఈ చాదస్తంఏమిటి" అన్నారు. "నాకు కాదు పిచ్చి, మీకే" అన్నాను. దాంతో వాళ్లు పక పకా నవ్వుకుంటూ వెళిపోయారు. నాకు యెంతో కష్టమని పించింది. నే నెలా పోతే వీళ్లకేం?-

నేను సైకిలు మీదే వెళతాను ఆఫీసుకు. ఆఫీసుకీ, మాయింటికీ మైలున్నర దూరం. యెప్పుడూ బజార్లో జనం యెక్కువగానే వుంటారు. లక్షణంగా తయారవు తాను- అలాగని సూటూ, బూటూ వేసుకోను. తెల్లని పంచా, తెల్లని లాల్చీ, తెల్లని కండువా—యివీ నా దుస్తులు. ఓ జేబు రుమాలు కూడా వుంటుంది. అద్దంలో చూచుకుంటే, నామట్టుకి నేనే మురిసి పొయ్యేవాడిని. పాతికేళ్ళవాడిలా అనిపించేది. మీసం లక్షణంగా, సగం దాకా తీసేశాను.

ఓ ముప్పావుగంట ముందుగా బయలుదేరేవాణ్ణి. నలుగుర్లాగా విరగబాటుగా, యెక్కువ స్పీడుగా తొక్కడం, దారిలో అనేక ఏక్సిడెంట్సుకి గురిఅవడం — అంటే నాకు గిట్టదు. నింపాదిగా ఆఫీసు చేరేసరికి అయిదు నిమిషాల టయిము ముందేది. నా సైకిలు యెలా వుంటే వాళ్ళకెందుకు! సైకిలుకి రెండు బెల్లులుంటే వాళ్ళకేం?— విరగబడి నవ్వేవారు. నా సైకిలు చుట్టూ మూగేవారు రోడ్డుమీద. రెండు బెల్లులు వుట్టినే, వెర్రివాడనై తగిలించలేదు. నాకు, సైకిలు తొక్కుతూ తొక్కుతూ రుమాలుతో ముఖం తుడుచుకోవడం అలవాటు. అది కుడిచేతితోనే చెయ్యాలి. యెడమచేత్తో హేండిలు పట్టుకుని త్రొక్కవలసి వస్తుంది. అలాంటప్పుడు దారిలో వున్న మనుష్యుల్ని యెలా తప్పించడం? అందుకే ఎడమచేతిదగ్గర ఒక బెల్లుండాలి. యింకా జలుబు చేస్తే ఎడమ చేత్తో చీదుకోవాలి. అప్పుడు కుడిచేత్తో హేండిలు పట్టుకుని త్రొక్కుతూంటే ఉపయోగించడానికి కుడిచేతిదగ్గర ఒక బెల్లు వుండాలి. అందుకోసం వాళ్ళు నవ్వడం యెందుకు? వాళ్ళుగూడా రెండేసి గంటలు పెట్టుకోకూడదూ?!—

ఆఫీసు కెళ్ళి నా కుర్చీకి దగ్గరగానే ఉంచుకుంటాను సైకిల్ని. అందుకు కూడా నవ్వడమే. బయట వుంచినట్లయితే యెవడన్నా పట్టుకుపోయినప్పుడు యేం చెయ్యగలం? తరవాత యెంత డబ్బు ఖర్చెట్టి పోలీసులతో తిరిగితేమాత్రం యేం ప్రయోజనం. ముందుగానే జాగ్రత్తపడితే సరిపోయేదిగా!—

నేను కుర్చీలో కూచుని, నా ముద్దుల రిమింగ్టన్ మిషన్ని తుడిచి, కాగితాలు సరిచేసి నాలుగు లైనులు కొట్టేసరికల్లా, ఒక్కొక్క గుమస్తా చేరి, "గోపాలం గారూ" అంటూ యిష్టం వచ్చినట్లుగా వెటకారా లాడతారు. నేను సంసారంలో దిట్టతనంచూపితే వీళ్లకేం? సైకిలుని నా దగ్గరవుంచుకుంటే వీళ్లకేం? కూర పెరడు పెంచుకుంటే వీళ్ళకేం?—

వాళ్లు యెన్ని అన్నా వూరుకుని నామట్టుకి నేను టైపుచేసుకుంటూ, వుంటాను. ఓమాటు నాకు మహా కష్టమనిపించింది. వాళ్లు యేదో అన్నారు. నాకు గుర్తులేదు. నేను సహించలేక "వా జన్మవేషాలూ, పెయ్యమ్మ కబుర్లూ చెప్పకండి. నావూసెత్తితే ఒప్పేదిలేదు" అని నిక్కచ్చిగా చెప్పేశాను. దాంతో మహారోషం వచ్చినవారల్లే, కళ్లెర్రజేస్తూ తాసిల్దారుతో యేదో చెప్పారు కాబోలు, నామీద రుసరుస



1 తులము టిన్నులలో అన్నిచోట్ల దొరుకును.
శ్రీ అంబాళ్ అండు కంపెనీ,
తపాలు పెట్టె నెం. 8. మదరాసు.

లాడాడు. నేను వూరుకోలేదు "నాపనిలో లోపంవుంటే అడగండి" అన్నాను. అది మనసులో వుంచుకున్నాడు గావును - ఓమాటు తప్పుగా టైపుచేశానని, నా పర్సనలు రిజష్టరులో యిష్టంవచ్చినట్లూ రాసి, ఉద్యోగం వూడేంతవరకూ చేశాడు. నా అదృష్టం బాగుంది గనక గండం గడిచి బయటపడ్డాను. నలుగురిలాగా వెనకాల "భళా భళీ" అంటూ తిరగనని నామీద ఓ విధమైన కోపమూ, ఈర్ష్యాను.

ఆఫీసంతా ఒకటి - నేనొక్కణ్ణే ఒక టీను. నాకు శృంగారకథలంటే యిష్టం అలాంటి పుస్తకాలు ఆఫీసుకు తెచ్చుకుని, విసుగుపుట్టినప్పుడు చదువుకుంటాను. అందుకూడా విమర్శలే బయలుదేరేవి.

సాయంకాలం అయిదుగంటలూ కొట్టగానే యింటికిబయలుదేరి ఆరుగంటలకల్లా చేరేవాణ్ణి, దారిలో పుస్తకాలు కొనుక్కొని.

సైకిలుకి పక్కా ఒక గంటదాకా సేవ చేసి, అప్పుడే కొన్న కొత్త సైకిల్లే తయారుచేసేవాణ్ణి. యీ పనికి కూడా నన్ను ఎకసక్కెలాడేవాళ్లు

భోజనందగ్గర కూచునేసరికి నిలువునా ప్రాణంపోయినట్లనిపించేది. అందరూ తినేసి నాకు మాత్రం ఓమూలపడేసేవారు. కాని యేం చెయ్యగలను?—

భోంచెయ్యడం అయిందనగానే, వినోదం కావలసివుండేది. కొన్నిపత్రికలు చదుకునేవాణ్ణి.

నేను బాగా కథలురాసేవాణ్ణి. యింగ్లీషు నుండి తెలుగులోకి అనేక కథలు అనువాదంచేశాను. స్వయంగా కూడా కొన్ని కథలు రాశాను. కొన్ని స్వంతంగా ముద్రించాను. కొన్ని పత్రికల్లో ప్రకటింపబడ్డాయి. అప్పుడు పత్రికలవాళ్లు అభినందిస్తూ రాసిన ఉత్తరాలూ, పంపిన మనియార్డర్లు తాలూకు కూపన్లూ యెన్నో వున్నాయి యిప్పటిదాకా.

యిన్ని కథలూ రాసేవాణ్ణిగాని, సంతృప్తిమాత్రం లేకపోయేది. నేను రాసిన కథని ఒక్కదాన్నైనా మా ఆవిడగారు చదివి "యిది బాగుంద" అంటారేమోనని ఉవ్విళ్ళూరేవాణ్ణి - కాని ప్రయోజనం లేకపోయేది.

ఒక్కొక్కరాత్రి నాకు నిద్రవుండనే వుండేదికాదు. నేను హఠాత్తుగా యివాళ చచ్చిపోయాను అనుకోండి—రేప్పొద్దున్న నా ఉత్తరక్రియలు జరిపించడానికి వాళ్లకి డబ్బు వుండాలిగా - అంత డబ్బూ నాదగ్గరేవుండి పోయింది. అంచేత ఓరెండు వందలరూపాయిలు దాకా మా ఆవిడదగ్గర దాచడం యుక్తమనిపించేది. ఒక్కసారి దిగ్గునలేచి, పెరటిగుమ్మంలో పడుకున్న మా వాజమ్మని లేపి - "యీడబ్బు నీదగ్గరుంచు - యీరాత్రి నేను చచ్చిపోతే ఖర్చులకి వుండాలి" అని చెప్పి ఆడబ్బు యిచ్చేసి మళ్లా వీధి గుమ్మంలో పడుక్కునేవాణ్ణి. తెల్లారింతర్వాత ఆ డబ్బుతీసుకునేవాణ్ణి.

మరొక్క నాడు మరీ ఆందోళనగా వుండేది. నాప్రయోజకత్వమువల్లనే యింత ఆస్తి గడించాను. నా తరవాత యీ ఆస్తిని స్థిరపరచుకొని పొదుపుగావ్యవహరించడం మా ఆవిడచేతగాదు.

పోనీ నాకు కొడుకులున్నారేమో అంటే అదీ లేదు. అంచేత ఓ కుర్రాణ్ణి దత్తత చేసుకుంటే బాగుండును. చిన్నవాడైతే లాభం లేదు. పదిహేడు—యిరవై యేళ్ళవాడుండాలి. తీరా అలాగే దత్తత చేసుకున్నానే కట్టండి - వాడు నన్ను తన్ని యీ ఆస్తినంతట్నీ పాడుచేస్తాడేమో - అబ్బెబ్బె! ఆ వూసు అసలే తలపెట్టకూడదు - అనే నిర్ణయాని కొచ్చేవాణ్ణి.

యింకోనాడు-యీ ఆస్తినంతటినీ నగదు రూపంలోకి మార్చేస్తే యేం ఫరవాలేదు. నగదుని పైకి కనబడకుండా దాచవచ్చును. యిదే మంచిది - అనుకునేవాణ్ణి.

యింతకీ మా ఆవిడ జాగ్రత్త కలదయితే, యిన్ని ఆలోచనలే వుండకపోను మరి. అప్పుడప్పుడు యెంతగానో నూరిపోసేవాణ్ణి — అయినా ఆవిడ పుస్తకం పట్టుకోడానికి నిరాకరించేది. పోనీ తను చెడిపోవడం బాగానే వున్నది. తనెలాగూ యిక బాగుపడదు. పిల్లలనేనా బాగు చేస్తుందేమో అనుకుంటే — అదీ లేకపోయెను.

మహానుభావుడు, వీరేశలింగం పంతులుగారు ఉట్టినే అనలేదు ఆడది బాగా చదువుకోవాలని. తెలిసే అన్నాడు. మా ఆవిడే గాని నిజంగా చదువుకున్నదే అయితే, మా పిల్లలు బాగుండరూ?—నాకు యింతవరకూ ఆలోచనకి తావుండేదా?—

ఓనాడు, యెంత విచారించినా లాభం లేదనుకుని పిల్లలిద్దరిపేరా, మా ఆవిడ రత్నమ్మగారిపేరా అంత ఆస్తినీ రాసి రిజిష్టరీ చేయించాను. యిక నేను చచ్చిపోయినా ఫరవాలేదు.

కాని మరి నా హృదయానికి శాంతి లేకపోయింది. ఆర్థికంగా యెటువంటి లోపమున్నూ లేదు. దాంపత్యంలో గాని, సంసారంలో గాని, సమాజంలో గాని— యెక్కడ తృప్తిలేకపోయింది. యిదే నన్ను వేధించుకుతింటున్న ప్రబలసమస్య. ★


కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం. జి వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

గనోక్యూర్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మశీ, రాజమండ్రి.

నపుంసకతైలం

అంగ నరములు బలహీనత చెంది చిన్నదైన, తిర్గి యథాప్రకారమై పూర్తి సౌఖ్య మనుభవించుటకు 45 యేండ్ల ప్రఖ్యాతి చెందినది.
1సీసా రూ.10/కల్దార్ వి.పి.రూ 1-0-0.
ఆర్డరుతో రు 1/- పంపవలెను.
డా॥ రత్నం సన్స్ మెడికల్ హాల్
మలకపేట బిల్డింగ్స్,
హైద్రాబాద్, దక్కన్.

కుట్టుపని స్వబోధిని (తెలుగు)

Self Tailoring and Cutting Teacher"
కొత్త పద్ధతిలో కత్తిరించి కుట్టు పాఠములు గలది. ప్రతి దర్జీవారికి, స్త్రీలకు ముఖ్యము. 32 పేజీలు 36 పటములుగల పుస్తకము అ. 12 పోస్టుఖర్చులు అ. 5-మహారాజ పుస్తకశాల అరుణాచల మొదలి వీధి, 26 బీటు, మద్రాసు.

ఒక గంటలో యౌవ్వనము
కామ స్తంభన

ధాతుపుష్టి. సంసారసుఖము నిచ్చుటలో సాటిలేనిది. నిరాశచెందిన వృద్ధులయందు శక్తి, ఉత్సాహము నిచ్చును రు. 2-8-0

మదన మంజరి ఫార్మసీ

184, చైనా బజారురోడ్డు, మద్రాసు
బెజవాడ—శ్రీనివాస మెడికల్ స్టోర్సు పార్కు రోడ్డు, రాజమండ్రి—ఈశ్వరదాస్ & కో. మెయిన్ రోడ్డు. నెల్లూరు ఆర్యన్ ఫార్మశీ.